నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్ నారాయణపేట

3 | మహబూబ్‌నగర్, శనివారం 17 ఫిబ్రవరి 2024 | MAHABUBNAGAR NARAYANPET

- గంజి కేంద్రాలు, తాగు, సాగునీటి గోస తీర్చిన కేసీఆర్
- పసిడి పంటల మాగాణిగా మార్చిన రైతు బాంధవుడు
- కొత్త జిల్లాల ఏర్పాటుతో మారిన పాలమూరు రాత

నేడు కేసీఆర్ జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ యోధుడు, సాధకుడు, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను శనివారం ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఊరూరా ఘనంగా జరుపు కోనున్నారు. బీఆర్ఎస్ నాయకులతో పాటుగా ఉద్యమకారులు వేడుకల నిర్వహణకు సన్నద్ధమయ్యారు. కేసీఆర్ పేరు పాలమూరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఉద్యమ కాలంలో రాజోళి బండను బద్ధలు కొడతామంటూ సీమ నేతలు చేసిన ప్రకటనతో స్వయంగా పాదయాత్ర చేసి, సీమనేతలకు తెలంగాణ యాసలో ధీటైన, ఘాటైన బదులిచ్చి రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించారు ఆయన. ఆ తర్వాత చేసిన పాదయాత్రతో పాలమూరులో ఉద్యమం పతాక స్థాయికి చేరింది. కేసీఆర్ వెంట నడిచిన నాటి చిన్న నేతలు ఆ తర్వాతి కాలంలో రాష్ట్ర నేతలుగా, ప్రజాప్రతినిధులుగా, మంత్రులుగా ఎదిగారు. ఇక పాదయాత్ర సందర్భంగా గిరిజనులకు స్వయం పరిపాలన చేస్తామంటూ ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే తండాలను పంచాయతీలుగా మార్చడం విశేషం.



బాలానగర్ మండలం నేలబండ తండాలో కేసీఆర్ పర్యటన (ఫైల్)

గిరిజన సమస్యలను తెలుసుకుంటున్న కేసీఆర్ (ఫైల్)

తెలంగాణ చందురుడు.. అభివృద్ధి ప్రదాత..

అపర భగీరథుడు.. రైతు బాంధవుడు.. గులాబీ బాస్ కేసీఆర్.. ఈ మూడక్షరాల పదం ఉమ్మడి పాలమూరు జిల్లా వాసుల్లో చెరగని ముద్ర వేసుకున్నది. గతంలో ఎంపీగా ఉంటూ దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఆకాంక్షను తీర్చిన ఉద్యమ యోధుడు.. గత పదేండ్లలో తెలంగాణతో పాటు కరువు, గంజి కేంద్రాలకు నిలయమై అన్నం కోసం అల్లాడిన పల్లెల ముఖ చిత్రాన్ని మార్చిన మహనేత.. అంతటి మహోన్నతుడి జన్మదినోత్సవ వేడుకలకు వేళైంది. శనివారం ఉత్సాహంగా నిర్వహించేందుకు పల్లెలు, పట్నాలు సిద్ధమయ్యాయి. కాలం మారినా, పాలన మారినా.. కేసీఆర్ పేరు పాలమూరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనున్నది.

– నాగర్‌కర్నూల్ (నమస్తే తెలంగాణ) /గద్వాల/బాలానగర్, ఫిబ్రవరి 16

అపన్ తండేమ.. అపనోరాజ్‌కు
నాడే అభయం

- నేలబండతండాలో కేసీఆర్ పల్లెనిద్ర
- తండాలను జీపీలు చేసేందుకు హామీ

బాలానగర్, ఫిబ్రవరి 16 : బాలానగర్ మండలం నేలబండతండా(వాల్యానాయక్)తండా.. ఈ తండా పేరు వింటేనే 2008 ఏప్రిల్ 11న తెలంగాణ ఆత్మ గౌరవ రథయాత్రలో భాగంగా ఉద్యమ నేత కేసీఆర్ పల్లె నిద్ర చేసిన సందర్భం టక్కున గుర్తొస్తుంది. పల్లెనిద్ర తర్వాత మరుసటి రోజు ఉదయమే వేప పుల్లతో పండ్లు తోముతూ తండాలో గులాబీ బాస్ పర్యటించారు. స్థానికుల సమస్యలను ఓపికతో ఆలకించారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక ఎందరో వలస వెళ్లారని తెలుసుకొని ఆవేదన చెందారు. కుటుంబాలను వదిలి ముంబయి, ఇతర నగరాలకు పోయి బతికేటోళ్ల దీన గాథలు ఎన్నో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి, గిరిజన నేత వాల్యానాయక్‌తో కలిసి తండాలో రాజ్యమేలుతున్న సమస్యలు, ఉపాధి కరువై వలసలు పోతున్న గిరిజనుల బాధలను ఉద్యమ సూరీడికి వివరించారు. తండాలో మంచినీటి వసతి లేదు. వర్షాలు లేక పంటలు పండే పరిస్థితి లేదు. అక్కడక్కడా బోర్లు, బావుల్లో నీళ్లున్నా సరైన కరెంట్ లేక పొలాలు ఎండే పరిస్థితి.. దీనికితోడు స్థానికంగా ఉపాధి అవకాశాలు కరువయ్యాయి. చాలా వరకు ఉపాధి కోసం వలస వెళ్లారు. దీంతో స్థానికంగా కేవలం వృద్ధులు, చిన్న పిల్లలే దర్శనమిచ్చే పరిస్థితి ఉన్నదని తెలిపారు. వర కట్నం ఇవ్వాలనే భయంతో ఓ వితంతువు తన ముగ్గురు ఆడపిల్లలను విక్రయించిన సంఘటన తండా

నేలబండ తండాలో లక్ష్మారెడ్డితో కేసీఆర్ (ఫైల్)

లో పర్యటించిన కేసీఆర్ దృష్టికి వచ్చింది. అప్పటికప్పుడే ఆ పిల్లలను తిరిగి తల్లివద్దకు చేర్చి వాళ్లకు రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయంగా బ్యాంకులో డిపాజిట్ చేయించారు. స్వరాష్ట్రం ఏర్పడ్డాక పేద ఆడ బిడ్డల పెళ్లికి సాయం చేస్తా అని నాడే ప్రకటించారు.

నాడు చెప్పినట్లే..

అపన్ తండేమ.. ఆపనో రాజ్ పేరిట మన తండాలో మన రాజ్యం రావాలని కోరిన గిరిజనులకు అప్పుడే కేసీఆర్ అభయమిచ్చారు. మనకు ప్రత్యేక రాష్ట్రం ఎంత ముఖ్యమో.. తండాలకు ప్రత్యేక గ్రామ పంచాయతీ కూడా అంతే ప్రధానమని కేసీఆర్ నాడే చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా మారుస్తామని నేలబండతండా వేదికపై స్పష్టంగా ప్రకటించారు. చెప్పినట్లుగానే తెలంగాణ సిద్ధించాక జీపీలుగా మార్చి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 3,700 తండాలకు సర్పంచులు, సుమారు 25 వేల వార్డు మెంబర్లు ఎన్నికయ్యారు.

పాలమూరు గుండెల్లో ఉద్యమ సూరీడు

నేడు ఊరూరా గులాబీ బాస్ కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఏదుల,
వట్టెం రిజర్వాయర్లను సైతం దాదాపు పూర్తి చేయించారు. కరివెన, ఉదండాపూర్ పనులు జరుగుతున్నాయి. ఇక భీమా, జూరాల, కోయిల్‌సాగర్, నెట్టెంపాడు పెండింగ్ పనులను పూర్తి చేయించారు. ఇలా అసాధ్యమనుకున్న కృష్ణా నీటిని ఎత్తిపోయించడంతో పాటుగా ఉమ్మడి పాలమూరులోని చెరువులను మిషన్ కాకతీయ పథకంతో పునరుద్ధరించారు. దీంతో కరువు దాదాపు దూరమైంది. నాడు వట్టిపోయిన బావులు, చెరువులు, బోర్లలో నీళ్ల పుష్కలంగా కనిపిస్తున్నాయి. పల్లెల్లో ఉన్న గంజి కేంద్రాలు ఇప్పుడు మాయమయ్యాయి. ఉన్న ఊళ్లోనే రైతులు సొంతంగా పని చేసుకుంటూ కుటుంబంతో జీవిస్తున్నారు.

వలసలకుచెక్‌పెట్టి..

మహబూబ్‌నగర్, నారాయణపేట నుంచి ముంబైకి వలస వెళ్లే కూలీలు లేకుండా పోయారు. పాలమూరుకే ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, రాజస్థాన్‌లాంటి ప్రాంతాల నుంచి వలస వచ్చే పరిస్థితులు మారాయి. ఇక అభివృద్ధిలో నూతన చరిత్ర గత పదేండ్లల్లో జరగడం విశేషం. ముఖ్యంగా నార్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగుళాంబ గద్వాల కొత్తగా జిల్లాలుగా ఆవిర్భవించాయి. ఈ జిల్లాల్లో ఐదు మెడికల్ కళాశాలలు, వనపర్తి, మహబూబ్‌నగర్‌కు ఇంజినీరింగ్ కళాశాలలు మంజూరయ్యాయి.

అలాగే అగ్రికల్చర్, పాలిటెక్నిక్, పీజీ, హార్టికల్చర్ కళాశాలలు, గురుకులాల ఏర్పాటుతో విద్యా, వైద్య రంగాల్లో వినూత్న మార్పు వచ్చింది. మహబూబ్‌నగర్‌లో ఐటీ పార్కు, కేసీఆర్ ఎకో అర్బన్ పార్కు, సూపర్ స్పెషాలిటీ దవాఖాన, సోమశిల, మన్ననూర్ ఎకో టూరిజం, జిల్లాలను అనుసంధానిస్తూ నిర్మించిన డబుల్ రోడ్లు, మినీ ట్యాంక్‌బండ్‌లు నిర్మాణాత్మకమయ్యాయి. జిల్లా కేంద్రాలైన మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తిలో అభివృద్ధి ఊహించని స్థాయిలో జరిగింది. టీఎస్‌పీఎస్సీ, టీఆర్‌టీ ద్వారా, మెడికల్, పోలీసు రిక్రూట్‌మెంట్, ఇతర శాఖల పరిధిలో వేలాది మంది యువతకు ఉద్యోగాలు కల్పించారు. ముఖ్యంగా పాలమూరు ఎంపీగా ఉంటూనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతో కేసీఆర్‌కు పాలమూరుపై ప్రేమ మక్కువ. ఇది పాలమూరు ప్రజలకు దక్కిన అదృష్టం. పదేండ్ల పాటు ప్రజలకు ఇచ్చిన నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యాన్ని సాకారం చేసిన కేసీఆర్ జన్మదిన వేడుకలు ఉమ్మడి పాలమూరులో ఘనంగా జరుపుకోనున్నారు. ఇప్పుడు ప్రతిపక్ష నేతగా మారినా ప్రజల కోసం ఉద్యమ పటిమతో ముందుకు సాగుతున్న కేసీఆర్ ఇక్కడి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోనున్నారనేది సత్యం.

ఆర్డీఎస్ నీటి కోసం పాదయాత్ర చేస్తున్న కేసీఆర్ (ఫైల్)

నడిగడ్డకు ఇచ్చిన హామీలు అమలు
మాట తప్పని కేసీఆర్

గద్వాల, ఫిబ్రవరి 16 : ఇచ్చిన మాట తప్పని నేతగా, ఓ సారి మాట ఇచ్చారంటే కట్టుబడే వ్యక్తిగా నడిగడ్డ ప్రజలకు సుపరిచితుడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్. గత సీమాంధ్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆర్డీఎస్ రైతాంగం సాగునీరు అందక తీవ్రంగా నష్టపోతున్నా ఇక్కడి పాలకులు పట్టించుకోలేదు. నడిగడ్డ ప్రజలు, రైతులను ఎండబెట్టిన నేతల దగ్గరకు వెళ్లి ఈ ప్రాంత ప్రతిపక్ష ప్రజాప్రతినిధి అక్కడ హారతులు పట్టింది. ఆర్డీఎస్ కింద వాస్తవంగా నడిగడ్డ రైతులకు 87,500 ఎకరాలకు సాగు నీరు అందాల్సి ఉంది. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఏనాడు 35వేల ఎకరాలకు మించి నీరు పారలేదు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు దృష్టికి నడిగడ్డ రైతులు తీసుకెళ్లారు. అందుకు చలించి పోయిన కేసీఆర్ ఆనాడు నడిగడ్డ ఆర్డీఎస్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి పాదయాత్ర చేపట్టాలని పూనుకొని జూన్10, 2004లో అలంపూర్ నుంచి ఆర్డీఎస్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ఎనిమిది రోజులు పాదయాత్ర చేశారు. అప్పుడు నడిగడ్డ రైతులు ఎదుర్కొంటున్న సాగు, తాగునీరు సమస్యలను రైతులు కేసీఆర్‌కు వివరించారు. నడిగడ్డ రైతుల సమస్యలు విన్న కేసీఆర్, సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటం తప్పదని చెప్పి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నడిగడ్డ ప్రజల కోరిక నెరవేర్చుతానని హామీ ఇచ్చారు. ఆర్డీఎస్ రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తానని అప్పుడు మాట ఇచ్చారు. అవసరమైతే ఆర్డీఎస్ ప్రాజెక్టు దగ్గర కుర్చీ వేసుకొని కూర్చొని నడిగడ్డ రైతులను కాపాడుకుంటానని, వారి చివరి ఆయకట్టు వరకు నీరు పారిస్తానని మాట చెప్పారు. రాష్ట్ర అవతరణ తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో రాగానే ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కేసీఆర్ ఆర్డీఎస్ రైతుల కష్టాలు తీర్చాలని ఆలోచన చేశారు. దీనికి మార్గం ఆర్డీఎస్ ప్రాజెక్టు నుంచి మనకు వచ్చే నీటి వాటాను తీసుకుంటూనే రైతులకు ఎప్పుడు రెండు పంటలకు నీరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తుమ్మిళ్ల లిఫ్టును ప్రారంభించారు. ఏడాది లోపే తుమ్మిళ్ల లిఫ్ట్ పనులు పూర్తి చేసి ఆర్డీఎస్ రైతుల చివరి ఆయకట్టు వరకు నీరు అందించారు. ఆనాడు పాదయాత్రలో రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని నడిగడ్డ రైతుల కళ్లలో ఆనందం నింపారు. ఇది ఎప్పటికీ నడిగడ్డ ప్రజలు మరచిపోలేని సంఘటనగా గుర్తుండి పోయింది. గత కాంగ్రెస్ పాలకులకు ఎన్నికల నినాదంగా మారిన గట్టు ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి ఎడారిగా ఉన్న గట్టు ప్రాంతాన్ని పచ్చని పైర్లతో కళకళలాడే విధంగా చేస్తానని మాట ఇచ్చి ఇచ్చిన మాట ప్రకారం గట్టు ఎత్తిపోతల పనులు ప్రారంభించి గట్టు ప్రజల చిరకాల వాంఛ తీర్చిన గొప్ప వ్యక్తి కేసీఆర్. అదేవిధంగా నడిగడ్డ విద్యావైద్యరంగాల్లో వెనుకబడిందని భావించి జిల్లాకు నర్సింగ్, మెడికల్ కళాశాలలు మంజూరు చేసి 100 పడకల దవాఖానను 300 పడకలకు పెంచి ఇక్కడి మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు తీసుకొని నడిగడ్డ ప్రజల మనస్సులో స్థానం సంపాదించుకున్న గొప్ప వ్యక్తి కేసీఆర్.

నీటి గోస తీర్చి..
కృష్ణమ్మను ఎత్తిపోసిన భగీరథుడు

చెంతనే కృష్ణమ్మ పారుతున్నా కొల్లాపూర్‌లో గుక్కెడు తాగునీటి కోసం గోసపడిన పరిస్థితులు సమైక్య పాలనలో జరిగాయి. అలాంటి కృష్ణమ్మను సమైక్య పాలకులు పెండింగ్‌లో ఉంచుతూ వచ్చిన కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టును సీఎం అయ్యాక కేసీఆర్ పూర్తి చేయించారు. దీనివల్ల నాగర్‌కర్నూల్ జిల్లా, వనపర్తి, జడ్చర్లలాంటి ప్రాంతాల్లో దాదాపుగా 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నది. ఇక దక్షిణ తెలంగాణ వరప్రదాయిని పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 2015, జూన్ 11న భూత్పూర్ మండలం కరివెన వద్ద శంకుస్థాపన చేశారు. ఈ పథకంలో తొలి రిజర్వాయర్ నార్లాపూర్‌ను సీఎం స్వయంగా గతేడాది అక్టోబర్‌లో ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా

కేసీఆర్ అరుదైన నేత : రావుల

రాజకీయాల్లో అరుదైన వ్యక్తుల్లో కేసీఆర్ ఒకరని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆయనతో ఉన్న అనుబంధాన్ని రావుల పంచుకొన్నారు. టీడీపీలో 1982 నుంచి కేసీఆర్‌తో కలిసి నేను పనిచేశాను. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నేను హౌసింగ్ బోర్డు చైర్మన్‌గా, ఆయన రవాణాశాఖ మంత్రిగా ఉండగా చీప్ విప్‌గాపనిచేశాను. రెండు ఉప ఎన్నికల్లో కలిసి పనిచేశాం. రాజకీయాల్లో అరుదైన వ్యక్తుల్లో ఆయన ఒకరు. ఆయన సునిశిత పరిశీలన, విషయ పరిజ్ఞా నం, ఏ సబ్జెక్టు అయినా విశ్లేషించే తీరు ప్రత్యేకంగా ఉంటాయి. లోతైన అవగాహనతో ఉంటారు. టీడీపీలో ఆయన జన్మభూమి, శ్ర మదానం కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం లో అద్భుతంగా పనిచేశారు. తనకున్న నాలెడ్జ్‌ను నలుగురికి పంచడం, తన విజ్ఞానాన్ని మెరుగుపర్చుకోవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తారు. ఆ యన ఎంపీగా మహబూబ్‌నగర్‌లో పోటీచేసినప్పుడు నేను టీడీపీ నుంచి వనపర్తి ఎమ్మెల్యేగా పోటీచేశాను. ఏదైనా పనిపై దృష్టిసారించారంటే దాన్ని పూర్తిచేసే వరకు విశ్రమించరు. అందుకే జీవితంలో అనేక విజయాలు సాధించారు. అసాధ్యం అనుకున్నవాటిని కూడా సుసాధ్యం చేయగలిగారు.

గ్రామాలాభివృద్ధికి కృషి

- అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

రాజోళిలో సీసీరోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

రాజోళి, ఫిబ్రవరి 16: నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనులు చేపడుతూ ప్రజలకు అండగా ఉంటామని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పేర్కొన్నారు. రాజోళి మండల కేంద్రంలో శుక్రవారం రూ.15లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అంతర్గత రహదారుల నిర్మాణంలో భాగంగా 690 మీటర్లలో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కేసీఆర్ సారథ్యంలో గ్రామాలకు ప్రత్యేక నిధులను కేటాయిస్తూ గ్రామాల రూపురేఖలు మార్చారని, అదే విధంగా నియోజకవర్గంలోని గ్రామాలకు ప్రభుత్వంతో నిధులను మంజూరు చేయిస్తూ అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. గ్రామాల్లో కార్యకర్తల కు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, కిరణ్‌రెడ్డి, ఎంపీటీసీ షాషావలీ, బీఆర్ఎస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, షాలు, మల్దకల్, వెంకటేశ్, నాగరాజు, సుధాకర్‌రెడ్డి, గౌరోజి, కృష్ణారెడ్డి, హంపయ్య, ఈరన్న పాల్గొన్నారు.

హోరాహోరీగా బాస్కెట్‌బాల్ టోర్నీ

అయిజ, ఫిబ్రవరి 16: ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న బాస్కెట్‌బాల్ టోర్నీలో తెలంగాణ, ఏపీ జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఉత్తనూర్‌లో నిర్వహిస్తున్న బాస్కెట్‌బాల్ టోర్నీలో శుక్రవారం లీగ్ మ్యాచ్‌లు పూర్తి చేసుకుని క్వార్టర్ ఫైనల్ పోటీలు జరుగుతున్నాయి. పోటీల్లో 6 మహిళా జట్లు, 12 పురుషుల జట్లు పాల్గొంటున్నాయి. ఆదివారంతో బాస్కెట్‌బాల్ టోర్నీ ముగుస్తుందని టోర్నీ కార్యదర్శి కొట్టం నీలిమ తెలిపారు. పోటీలకు తెలంగాణ, ఏపీకి చెందిన బాస్కెట్‌బాల్ క్రీడాకారులు హాజరైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కోచ్ నయీముద్దీన్ పాల్గొన్నారు.

రూ.1.90 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

నవాబ్‌పేట, ఫిబ్రవరి 16 : ఉద్యోగం వస్తుందని వాట్సాప్‌లో హాయ్ అని మెసేజ్ పెడితే ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించుకోవచ్చని ఆశ చూపి కుచ్చుటోపీ వేసిన సంఘటన నవాబ్‌పేట మండలంలో చోటు చేసుకున్నది. వివరాలిలా.. కూచూర్‌కు చెందిన నాగరాజు ఈ నెల 4వ తేదీన ఫోన్‌లోని ఇన్‌స్టాగ్రాంలో ఉద్యోగానికి సంబంధించిన ప్రకటన చూసి ఆ నెంబర్‌కు వాట్సాప్‌లో హాయ్ అని మెసేజ్ పెట్టాడు. వెంటనే ఓ లింక్ రాగా లాగిన్ కావాలని అవతలి వ్యక్తి సూచించడంతో లాగిన్ అయ్యాడు. ఈ సైట్‌లో పెట్టుబడి పెడితే రూ.లక్షలు సంపాదించవచ్చని ఎర చూపాడు. దీంతో రూ.100 పెట్టుబడి పెట్టగా డబ్బులు ఎక్కువ వచ్చాయి. ఆశకు పోయి పైసలు పెడుతూ చివరకు రూ.44వేల వరకు ఇన్వెస్ట్ చేశాడు. ఇంకా పంపాలని సైబర్ నేరగాళ్లు కోరడంతో అనుమానం వచ్చింది. 5వ తేదీన నాగరాజు యూపీఐ ఐడీ నుంచి రూ.లక్షా 90 వేలు ఖాళీ అయ్యాయి. దీంతో ఏం చేయాలో తోచక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

అర్ధరాత్రిహ ల్‌చల్

- తూటాల శబ్దంతో మార్మోగిన పొన్నకల్
- మూగజీవాలపై పేలిన తుపాకీ గుండ్లు
- 20 వీధికుక్కలు మృతి
- మరో ఐదు శునకాలకు గాయాలు

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 16 : అర్ధరాత్రి ఆగంతకులు హల్‌చల్ చేశారు. గన్‌తో వీధికుక్కలపై కాల్పులు జరుపుతూ అలజడి సృష్టించారు. దీంతో గ్రామస్తులు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ ఇంటి తలుపులు తీయడానికి కూడా సాహసించలేదు. వెంటాడి కాల్పులు జరపగా, 20 వీధికుక్కలు చనిపోగా, మరో ఐదింటికి తీవ్ర గాయాలైన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలంలోని పొన్నకల్ గ్రామంలో చోటుచేసుకున్నది. ఇందుకు సంబంధించి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం అర్ధరాత్రి పొన్నకల్ గ్రామంలోకి మారుతీ బ్రెజా కారులో వచ్చిన ఆగంతకులు మసీదు వద్ద ఉన్న ఓ కుక్కపై లేజర్‌లైట్ వేసి గన్‌తో కాల్పులు జరిపారు. ఆ శబ్దానికి ఆ పక్కనే ఆలయంలో శివమాలధరించిన రాజు, ఆంజనేయులు నిద్రలో నుంచి లేచి చూడగా, కారు గ్రామంలోకి వెళ్తూ కనిపించింది. వీధుల్లో కారులో తిరుగుతూ కనిపించిన కుక్కలపై కాల్పులు జరిపారు. ఆ సమయంలో ఆగంతకులను కారులో చూసిన ఆంజనేయులు, రాజు గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు. దీంతో గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి రాజవర్ధన్‌రెడ్డి బయటకు వచ్చి చూశాడు. కానీ వారి చేతిలో లేజర్ లైట్‌తో ఉన్న తుపాకులు ఉండడంతో ఏం చేయాలో తెలియక అలాగే ఉండిపోయాడు. అర్ధరాత్రి తుపాకుల మోతలను చూసిన గ్రామస్తులు భయంతో బయటకు రాలేదు. బిక్కుబిక్కుమంటూ ఇండ్లలోనే ఉండిపోయారు. తెల్లవారాక గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లడంతో వారు ఉదయం 8:30గంటలకు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై శ్రీనివాసులు పోలీసులతో ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి సీఐ రామకృష్ణకు సమాచారమిచ్చారు. ఆయన ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీంతో ఆనవాళ్లను సేకరించారు. అదేవిధంగా గ్రామస్తులకు బుల్లెట్‌కు ఉండే కోట్స్ రెండు లభించాయి. వాటిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

20 కుక్కలు మృతి..

గ్రామంలో కారులో తిరుగుతూ మొత్తం 25 కుక్కలపై తుపాకులతో కాల్పులు జరిపారు. వీటిలో ఐదు కుక్కలు గాయాలతో బతికి బయటపడగా, 20కుక్కలు మృతిచెందాయి. వాటిని గ్రామ పంచాయతీ సిబ్బంది సహాయంతో ట్రాక్టర్‌లో వేసి గ్రామానికి దూరంగా తీసుకెళ్లారు. పశువైద్యాధికారి రాజేశ్‌ఖన్నా వాటికి శవపరీక్షలు నిర్వహించి నమూనాలను సేకరించారు. హైదరాబాద్‌లోని రెడ్‌హిల్స్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపనున్నట్లు తెలిపారు.

విశ్రాంత ఆర్మీ జవాన్ తుపాకీ స్వాధీనం..

గ్రామంలో కుక్కలపై తుపాకులతో కాల్పులు జరపడం వెనక గ్రామస్తుల హస్తం ఉండి ఉండవచ్చని సీఐ రామకృష్ణ విచారణ చేశారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ జవాన్ రాజవర్ధన్‌రెడ్డి 2019 పదవీ విరమణ సమయంలోనే తుపాకీ కోసం దరఖాస్తు చేసుకోగా, ఇచ్చారని, కొన్ని రోజులు బ్యాంకులో ఉద్యోగం చేసి మానేసినట్లు పోలీసులకు రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆ తుపాకీ ఇంకా అతని వద్దనే ఉందని తెలియడంతో ఎస్సై శ్రీనివాసులు స్వాధీనం చేసుకున్నారు. తుపాకీకి సంబంధించిన 10రౌండ్ల బుల్లెట్లు ఇవ్వగా, దుండగులు కాల్చిన బుల్లెట్ల కోక్కు, రిటైర్డ్ ఆర్మీ జవాన్ గన్నుకు ఎలాంటి సంబంధం లేదని సీఐ తెలిపారు.

భయం గుప్పిట్లో పొన్నకల్..

కారులోని నలుగురు వ్యక్తులు తుపాకులతో కుక్కలపై కాల్పులు జరిపిన ఘటనను గ్రామంలో ఆరుబయట మంచంపై నిద్రించిన రామస్వామి గమనించాడు. కుక్కను చంపడం చూసి భయంతో ఇంట్లోకి పరుగు పెట్టాడు. తర్వాత గ్రామస్తులకు ఈ విషయమై సమాచారం ఇచ్చాడు. బ్రెజా కారులో నలుగురు తుపాకులు పట్టుకొని కుక్కలపై కాల్పులు జరిపినట్లు తెలిపారు. కాల్పుల కలకలంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

దోషులను పట్టుకుంటాం..

మూగజీవాలపై వైరంతో తుపాకీతో కాల్చిచంపడం హేమమైన చర్య అని, కాల్పులు జరిపిన వారిని వీలైనంత త్వరగా పట్టుకుంటామని భూత్పూర్ సీఐ రామకృష్ణ చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి విజయరామరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. విచారణ చేపట్టి త్వరలోనే దోషులను పట్టుకుంటామని తెలిపారు.

మృతి చెందిన కుక్కలను ట్రాక్టర్‌లో వేస్తున్న సిబ్బంది



జడ్చర్ల : గంగాపూర్‌లో చెన్నకేశవస్వామికి రథోత్సవానికి అశేషంగా తరలివచ్చిన భక్తజనం

ఘనంగా చెన్నకేశవస్వామి రథోత్సవం

- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
- గోవింద నామస్మరణతో మార్మోగిన గంగాపురం

జడ్చర్ల, ఫిబ్రవరి 16 : జడ్చర్ల మండలంలోని గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు గత వారం రోజులుగా కొనసాగుతున్నాయి. శుక్ర వారం రథసప్తమి సందర్భంగా చెన్నకేశవస్వామి రథోత్సవం(పెద్దతేరు) నిర్వహించారు. స్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా తరలివచ్చి దాసంగాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది భక్తులు తాము కోరుకున్న కోర్కెలు తీరడంతో స్వామివారికి కోడెలను, వివిధ రకాల కానుకలు సమర్పించారు. నిర్వాహకులు ఆలయ ఆవరణలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. రథోత్సవం సందర్భంగా సాయంత్రం పెద్దతేరును పూలు, విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించా రు. పెద్దతేరు సందర్భంగా ముందుగా రాత్రి తేరు వద్ద వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య హోమం తోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు గోవిందా.. గోవిందా అం టూ రథాన్ని ముందుకు లాగడంతో ఆ ప్రాంతం గోవింద నామస్మరణతో మార్మోగింది. రథోత్సవానికి వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. అయితే శనివారం శకటోత్సవం (బండ్లు తిరుగుట)నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో దీప్తిరెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ సమీపంలో వివిధ రకాల దుకాణాలు వెలిశాయి. తినుబండారాలు, చిన్నపిల్లలకు సంబంధించిన ఆటవస్తువులు, గాజులు, మిఠాయిల దుకాణాలు, రంగులరాట్నాల వద్ద పిల్లలు, మహిళల సందడి కనిపించింది.

కన్న తల్లే కడతేర్చింది..

- వివాహేతర సంబంధానికి అడ్డుగా భావించి ఘాతుకం

లింగాల, ఫిబ్రవరి 16: కనిపెంచిన కూతురును కన్నతల్లే కడతేర్చింది. ఈ ఘటన నాగర్